# కలెక్టర్ అనురాగ్‌జయంతిని అభినందించిన కెటిఆర్

## ట్వీట్టర్ వేదికగా రెండు సార్లు అభినందనలు




రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 11 (మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల కలెక్టర్ అనురాగ్ జయంతిని మంత్రి కెటిఆర్ అభినందించారు. కలెక్టర్ చేస్తోన్న కృషిని అభినం దిస్తూ ట్వీట్టర్ వేదికగా ఒకే రోజు రెండు సార్లు పోస్టు చేశారు. సోమవారం మంత్రి కేటీఆర్ జిల్లా లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా తంగల్లపల్లి మండలం గండిలచ్చ పేటలో గ్రామంలో చెదల దుర్గ య్య, చెదల సుమన్ లు తండ్రి కొడుకులు ఉమ్మడిగా దళిత బంధు నిధులతో పౌల్ట్రీ ఫారం ఏర్పాటు చేశారు. ఫౌల్ట్రీ ఫారం ఫోటోలను తన ట్వీట్టర్ లో జిల్లాకు వచ్చే ముందు ఉదయం మంత్రి కే తారక రామారావు పోస్ట్ చేస్తూ ఇందుకు ప్రత్యేక చొరవ తీసుకున్న జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతికి అభినందనలు తెలిపారు. ఇదే రోజు రాజన్న సిరిసిల్ల జిల్లాలో పర్యటన సందర్భంగా రాష్ట్రంలోనే మొట్ట మొదటి సారిగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర స్థాయిలో ఏర్పాటు చేసిన ఫిజియోథెరపీ సేవల ను తంగళ్ళపల్లి మండల కేంద్రం పిహెచ్‌సిలో మంత్రి ప్రారంభించారు. అనంతరం ఈ ఫొటోలను జిల్లా కలెక్టర్ తన అధికారిక ట్వీట్టర్ ఖాతాలో పోస్ట్ చేశారు. ఈ ట్వీట్ ను రిట్వీట్ చేసిన మంత్రి తారక రామారావు ఇది ఆలోచనాత్మకమైన చొరవ అని, వెల్ డన్ కలెక్టర్ అనురాగ్ అంటూ ప్రశంసించారు. ట్వీట్టర్ వేదికగా ఒకేరోజు రెండు సార్లు అనురాగ్ జయంతిని మంత్రి అభినందించడం పట్ల సామాజిక మాధ్యమాల్లో నెటిజన్లు షేర్ చేస్తూ జిల్లా కలెక్టర్‌ను అభినందిస్తున్నారు. ప్రశంస కు పూర్తిగా అర్హులు అంటూ జిల్లా కలెక్టర్ కు నెటిజన్లు ప్రశంసలతో ముంచెత్తుతున్నారు.

## ఏసీబీ వలలో పెద్దపల్లి సబ్ రిజిస్టార్

రూ.60వేలు లంచం తీసుకుంటూ

ఏసీబీకి చిక్కిన సబ్ రిజిస్టార్

2 లో





మనం
కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్
బుధవారం | 12 | ఏప్రిల్ | 2023 | పేజీలు : 8

# పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ ఆర్. వి. కర్ణన్



కరీంనగర్ బ్యూరో,ఏప్రిల్11( మనం న్యూస్): జిల్లా కేంద్రం లోని సెయింట్ అల్ఫోన్స్ ఉన్నత పాఠ శాలలో నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని జిల్లాకలెక్టర్ ఆర్. వి. కర్ణన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షా జరుగుతున్న సరళినిపరి శీలిం చారు. పరీక్షా కేంద్రంలో ఉన్న సమ స్యలను విద్యార్థులను అడిగి తెలు సుకున్నారు. పరీక్షలకు హజరైన వి ద్యార్థులతో మాట్లాడుతూ పరీక్షలను ప్రశాంతంగా వ్రాయాలని, ఎటువం టి ఇబ్బందులు ఉన్న ఇన్విజిలేటర్లకు తెలియజేయాలని సూచించా రు. పరీక్షా కేంద్రాల్లో సెల్ ఫోన్ తో లోనికి ఎవరిని అనుమతిం చవద్దని అన్నారు. భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉండాల న్నారు. పరీక్ష కేంద్రాలలో ఏర్పాట్లు సక్రమంగా జరగాలని ఆన్నారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు మంచినీటిని అందించా లని, ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా అధికారులు చూడాలని కలెక్టర్ సూచించారు.

# మహనీయుల ఆశయ సాధనకు యువత కృషి చేయాలి

### రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్‌కుమార్

### ఘనంగా మహాత్మ జ్యోతిభాపూలే 197వ జయంతి వేడుకలు



కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 11 (మనం న్యూస్)ః సమాజంలో బడుగు బలహీన వర్గాలు ఉన్నతంగా ఎదగాలని, సామాజిక, ఆర్థిక అసమానలు ఉండకూడదని, అందరు చదువుకొని జ్ఞానవంతులు కావాలని, మహిళోద్ధరణ కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలే అని, ఆయన ఆశయాల కోసం యువత కృషి చేయాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాద్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే 197వ జయంతి సందర్భంగా మంగళవారం శాతవాహన విశ్వవిద్యాలయం చౌరస్తా వద్ద ఏర్పాటు జ్యోతిబాపూలే జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొదటగా మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించి, ఆయన చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన గావించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ, సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘసేవకుడిగా సేవలందించిన మహాత్మా జ్యోతీబాపులే గురించి నేటి తరం యువత తెలుసుకోవడం మాత్రమే కాదు, ఆయన ఆశయాలను ఆకలింపు చేసుకోవాల్సిన అవసరం కూడా ఎంతైన ఉందన్నారు. పురాణాలు, ఇతిహాసాలతో ప్రపంచానికే దిక్సూచిగా నిలిచిన భారత ఉపఖండంలో నాటి నుండి నాటుకు పోయిన కుల, వర్ణ వ్యవస్థ కారణంగా ఆర్థిక వ్యత్యాసాలతో జీవనం సాగించడం జరిగిందన్నారు. ఆర్థికంగా, సామాజికంగా బలోపేతులై మేధోశక్తిని కలిగి ఉన్నవారు కుల, వర్ణ వ్యవస్థ కారణంగా వెనకకు నెట్టివేయబడుతున్నారని, దానిని రద్దు చేయడానికి అనాటి నుండే కృషిచేసిన మహనీయడు పూలే అని అన్నారు. మహిళలు కేవలం వంటింటికి మాత్రమే పరిమితం కాదని, స్త్రీ విద్య అభ్యసిస్తే ఆ కుంటుంబం మాత్రమే కాదు సమాజం కూడా బాగుపడుతుందని సంకల్పించి, మహిళలు చదువుకొవాలనే సంకల్పానికి తన ఇంటినుండే పునాదివేసి ఆయన బార్య సావిత్రిబాయికి చదువుచెప్పించారన్నారు. వారిరువురు కలసి మహిళలకు చదువు చెప్పారని తెలిపారు. ఆదే స్పూర్తి కలిగిన తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ నిరుపేదలైన రైతులను ఆదుకోవాలని రైతుబంధు, రైతు బీమా వంటి గోప్పపథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. అగ్రవర్ణాల పిల్లలకు మాత్రమే సాధ్యమైన విదేశి విద్యను, బడుగు బలహీన వర్గాల, దళిత, గిరిజన బిడ్డలకు విదేశివిద్యను అందించాలని, ఊహకందని విధంగా దేశంలో ఎక్కడా కనబడని విధంగా చదువులో మంచి ప్రతిభను కనబరిచిన వారికి జ్యోతిబాపూలే విదేశివిద్యా విధానాన్ని ప్రవేశపెట్టి 20లక్షల ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న ఘనత తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే ఉందని అన్నారు. దేశంలో ఎన్నో సంస్కరణలను తీసుకువచ్చిన పూలేకు భారతరత్న అవార్డును ప్రదానం చేయాలని పార్లమెంట్ సభ్యునిగా ఉన్నకాలంలోనే మే6, 2016 మే 6వ తేదీన పార్లమెంట్ లో తాను ప్రస్తావించినట్లు వినోద్‌కుమార్ గుర్తు చేశారు. జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ మాట్లాడుతూ ఉద్యమనేత, సంఘసంస్కర్త, అందరికి విద్య అందాలని కృషి చేసిన మహాత్మా జ్యోతిబా పూలే బడుగు, బలహీన వర్గాల కొరకు ఆయన అందించిన సేవలను కొనియాడారు. మహనీయుల జయంతి వేడుకలను అధికారికంగా ఘనంగా నిర్వహించే ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనన్నారు. జ్యోతిబాపూలేను స్మరించుకోవడం మాత్రమే కాకుండా విద్యాలయాలకు, స్కాలర్ షిప్ లకు ఆయన పేరునే పెట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ వై.సునీల్ రావు, జిల్లా పరిషత్ చైర్మన్ కనుమల్ల విజయ, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, పోలిస్ కమీషనర్ సుబ్బారాయుడు, శాతవాహన విశ్వవిద్యాయం వైస్ చాన్సలర్ మల్లేషం, సుడా చైర్మన్ జివి.రామకృష్ణారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, డిప్యూటి మేయర్ చల్ల స్వరూపారాణి, అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్‌లాల్, కార్పొరేటర్ బాగ్యలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ సేవా ఇస్లావత్, మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్, టిఎన్జీఓ అధ్యక్షులు మారం జగదీష్, కార్యదర్శి దారం శ్రీనివాస్, ఇతర బిసి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెల 14న జరిగే జై సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయండి

### ఏఐసీసీ కార్యదర్శి ,మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు



మంథని,ఏప్రిల్ 11 మనం న్యూస్ : మంథని పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఏఐసిపి కార్యదర్శి,మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఈ నెల 14న తేదీన మంచిర్యాల జిల్లా కేంద్రంలో మధ్యాహ్నం 3 గంటలకు జరిగే జై సత్యాగ్రహ దీక్షకు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున ఖార్గే వస్తున్నారని వారితో పాటు రాష్ట్ర,జిల్లా స్థాయి నాయకులు కూడా హాజరుకానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయ కులు, కార్యకర్తలు,అన్ని వర్గాల ప్రజలు,రాజ్యాంగాన్ని కాపాడాలని ఆలోచ న చేస్తున్న ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సెగ్గం రాజేష్,టౌన్ అధ్యక్షులు పోలు శివ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ శిభూషన్‌కాచే,మంథని సత్యం,జంజర్ల శేఖర్,మున్సిపల్ కౌన్సిలర్ పెండ్లి రమా,ఎరుకల ప్రవీణ్,బండ కిషోర్‌రెడ్డి,కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# పూలే అంబేద్కర్ స్ఫూర్తితో ముందడుగు వేయాలే

**- చరిత్ర తెలుసుకోకపోవడంతోనే అనేక అనర్థాలు**

**- సమాజం మేలు కొలుపు కోసమే పోరాటం చేస్తున్నాం**

**- జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్**



మంథని,ఏప్రిల్ 11 మనం న్యూస్ : మంథని మండలంలోని గుంజపడుగు గ్రామంలో మంగళవారం పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జ్యోతిరావుపూలే,బిఆర్ అంబేద్కర్ విగ్రహాలను పెద్దపల్లి జెడ్పి చైర్‌పర్సన్ పుట్ట మధుకర్,భూపాలపల్లి జెడ్పీ పర్సన్ జక్కు శ్రీ హర్షిణీ-రాకేష్,మున్సిపల్ చైర్పర్సన్ పుట్ట శైలజలు ప్రారంభించారు. ఈ సందర్భంగా పుట్ట మధుకర్ మాట్లాడుతూ అట్టడుగు వర్గాలకు అక్షరజ్ఞానం అందించి విశ్వానికి వెలుగులు అందించిన జ్యోతిరావుపూలే,ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కల్పించి గౌరవించేలా రాజ్యాంగం,రిజర్వేషన్ అందించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో సబ్బండ వర్గాలు ముందడుగు వేయాలని జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ పిలుపునిచ్చారు. ఆనాడు పూలే,అంబేద్కర్ లు మన భవిష్యత్ తరాల కోసం గొప్పగా ఆలోచన చేశారని వారి త్యాగాల ఫలితంగానే ఈనాడు అనేక ఫలాలు పొందుతున్నామని అన్నారు. అక్ష ర జ్ఞానంతోనే విజ్ఞానం,ఆలోచన వస్తుందని ఆలోచన చేసి అన్ని వర్గాలకు అక్షరాలు నేర్పించిన మహనీయుడు పూలే అని కొనియాడారు. అలాగే తన కుమారుడు మృత్యువుతో పోరాడుతున్నాడని తెలిపినా సమాజం బాగు కోసం,భవిష్యత్ తరాల బాగు కోసం కొడుకును త్యాగం చేసిన అంబేద్కర్ గొప్పవారని ఆయన అన్నారు. మహనీయుల చరిత్ర తెలుసుకోకపోవడం మూలంగానే అనేక అనర్థాలు చోటు చేసుకుంటున్నాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. మంథని నియోజకవర్గంలో 40 ఏండ్లు పరిపాలన చేసిన పాలకులు తండ్రి విగ్రహాలను తప్ప మహానీయులను తప్ప మ హనీయుల విగ్రహాలను ఏర్పాటు చేయలేదన్నారు. తనపై విమర్శలు చేసే కాంగ్రెస్ దళిత నాయకులు 40 ఏండ్లలో నాలుగు మహానీయుల విగ్రహాలు ఎందుకు పెట్టలేదని ఎమ్మెల్యేను ప్రశ్నించాలని ఆయన అన్నారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత ఇక్కడి పరిస్థితులను ఎదిరించి సమాజం మేలు కొలుపు కోసమే పోరాటం కోనసాగిస్తున్నామని అన్నారు. అట్టడుగువర్గాలకు మహనీయుల చరిత్ర తెలిస్తే ఆలోచనలు చేసి తిరుగుబాటు చేస్తారని,తమ అధికారం పోతుందని మహనీయుల చరిత్రను దాచిపెట్టారని ఆయన గుర్తుచేశారు. గత పాలకులు ఈ సమాజానికి ఏం చేసిందో ప్రజలు ఆలోచన చేయాలని తనపై కక్షసాధించడం ఎంతవరకు సమంజసమో ప్రజలు ఆలోచన చేసి గతానికి,ప్రస్తుతానికి వ్యత్యాసాలపై చర్చించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ప్రాంతానికి ఎంతో సేవ చేశానని,ఎన్నో కళాశాలలు తీసుకువచ్చానని ప్రస్తుత ఎమ్మెల్యే గొప్పలు చెప్పుకుంటున్నాడని కళాశాలలు తీసుకువస్తే వాటి బిల్డింగ్‌లు,సౌకర్యాల మాటేమిటని ఆయన ప్రశ్నించారు. మహనీయులను స్ఫూర్తిగా తీసుకుని అట్టుడుగు వర్గాలు అభివృద్ధిలోకి రావాలనే ఆరాటంతో ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. అనంతరం విగ్రహాల ఏర్పాటుకు కృషి చేసిన విగ్రహ కమిటీ సభ్యులతో పాటు పలువురు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో పెద్దపల్లి సబ్ రిజిస్టార్





పెద్దపల్లి, ఏప్రిల్11(మనం ప్రతినిధి): పెద్దపల్లి జిల్లా కేంద్రానికి చెందిన పూదరి శ్రీనివాస్ పెద్దపల్లి మండలంలోని రాఘవాపూర్‌కు చెందిన 1109/1 సర్వేనంబర్‌లోగల 1724 స్వేర్ యాడ్స్ భూమిని ఆరుగురికి పార్టీషన్ రిజిస్ట్రేషన్ చేయించుకోవడం కోసం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని సబ్ రిజిస్ట్రార్ రూ.60వేలు లంచం తీసుకుంటూ మంగళవారం ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఏసీబీ డీసీపీ తెలిపిన వివరాల ప్రకారం రాఘవాపూర్ గ్రామానికి చెందిన 1109/1 సర్వేనంబర్‌లోని 1724 చదరపు గజాల భూమిని ఆరుగురికి పార్టీషన్ రిజిస్ట్రేషన్ చేయించుటకు సబ్ రిజిస్ట్రార్ దేవనగిరి నిర్మిలను కలువగా, సదరు భూమి కోర్టులో ఉందని దాట వేశారు. దీంతో కోర్టు ఇచ్చిన ఉత్తర్వుల కాపీలను అందజేసినప్పటికి బాధితుడు పూదరి శ్రీనివాస్ వద్ద రూ. 60వేలు నగదు డిమాండ్ చేయడంతో, దీంతో డ్యాకుమెంట్ రైటర్ అనుదీప్‌ను పూదరి శ్రీనివాస్ కలిసి ఈవిషయాన్ని వివరించి, తన భూమి రిజిస్ట్రేషన్ చేయించాలని ఒప్పందం కుదుర్చుకున్నారు. వెంటనే గత పదిరోజుల క్రిందట సదరు అధికారి భూమిని రిజిస్ట్రేషన్ చేశార. కానీ రిజిస్ట్రేషన్ నెంబర్ వేయకుండా నిలిపివేశారు. భూమి యజమాని పూదరి శ్రీనివాస్ కుమారులైన ఇద్దరిని మినహాయించి నలుగురికి రిజిస్ట్రేషన్ చేయడానికి గాను రూ.60వేలు ఇవ్వాలని డిమాండ్ చేసింది. దీంతో బాధితుడు శ్రీనివాస్ ఏసీబీ అధికారులను కలిసి తమ సమస్యను తెలిపాడు. వెంటనే ఏసీబీ డీఎస్పీ భద్రయ్య ఆధ్వర్యంలో నలుగురు సీఐలు, ఏసీబీ సిబ్బంది వారిని ఆదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. వారి నుండి లభించిన నగుదును స్వాదీనంచేసుకొని కేసు నమోదు చేసుకొని విచారణ చేపడుతున్నామని ఏసీబీ డీఎస్పీ భద్రయ్య తెలిపారు. ఈదాడులలో ఏసీబీ సీఐలు రవీందర్, తిరుపతి, జాన్‌రెడ్డి, సునిల్,ఏసీబీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా పూలే జయంతి వేడుకలు

**విద్య యొక్క ప్రాముఖ్యతను చాటిచెప్పిన మహనీయులు**

**సామాజిక అసమానతలు తొలగించడమే పూలే ఆశయం**

**అర్హులైన ప్రతి ఒక్కరికి చేరవేసే విధంగా అధికారులు కృషి చేయాలి**

**జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ**



పెద్దపల్లి, ఏప్రిల్ 11(మనం ప్రతినిధి): చదువుతోనే జీవితంలో మార్పు సాధ్యమని, విద్యయొక్క ప్రాముఖ్యతను చాటిచెప్పిన మహనీయులు మహాత్మా జ్యోతిబా పూలే అని జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీమహాత్మ జ్యోతిబాపూలే 197వ జయంతి వేడుకలలో జిల్లా కలెక్టర్, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, అదనపు కలెక్టర్లు వి.లక్ష్మీనారాయణ, కుమార్‌దీపక్ లతో కలిసి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, జ్యోతి బాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహనీయుల స్ఫూర్తిని కొనసాగించుటకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా వారి జయంతి కార్యక్రమాలను నిర్వహిస్తున్నదని అన్నారు. మహనీయుల ఆశయాలు ఆశయాలకు అనుగుణంగా ముందుకెళ్లాలని కలెక్టర్ తెలిపారు. సామాజిక సమానత్వం సాధన కోసం జ్యోతిబాపూలే అప్పటి సమాజంలో పోరాటం చేశారని, ఆస్ఫూర్తి మనమంతా తీసుకోవాలని, సామాజిక అసమానతలు దూరమయ్యేందుకు మనవంతు కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. విద్య అందరికి అందాలని పూలే దంపతులు కృషి చేశారని కలెక్టర్ వివరించారు. ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ జ్యోతిబా పూలే ఆనాటి సామాజిక పరిస్థితులలో ఉన్న విభేదాలను, లోపాలకు ఆనాడే పరిష్కార మార్గాన్ని ఆలోచనచేసి, మార్పుకు మూలం చదువే అని భావించి బాలికలకు, స్త్రీలకు విద్యను అందించిన మహానీయులు జ్యోతిబా పూలే అని కొనియాడారు. మహానీయుల స్ఫూర్తి నిరంతరం ప్రజలకు తెలియాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్, పాలకుర్తి, జూలపల్లి, ఓదెల జడ్పీటీసీలు కందుల సంధ్యారాణి, లక్ష్మణ్, గంట రాములు, బిఎస్‌పి పార్టీ పెద్దపల్లి ఇంచార్జీ దాసరి ఉష, జిల్లా టీజీఓ అధ్యక్షుడు, రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ తూము రవీందర్, జిల్లా టీఎన్జీవో అధ్యక్షుడు బొంకూరి శంకర్, జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి, బీసీ సంక్షేమ సంఘం జాతీయ నాయకులు ఆకుల స్వామి వివేక్ పటేల్, రాష్ట్ర నాయకులు కె.రాజేందర్‌నేత, సదానందంనేత, బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనారీటీ సంఘాల నాయకులు, ప్రతినిథులు, పెద్దపల్లి ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి మానిటరింగ్ జిల్లా మాజీకమిటి సభ్యులు లింగమూర్తి, వివిధ ప్రజాప్రతినిథులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతి బా పూలే జయంతి వేడుకలు



కరీంనగర్ ,ఏప్రిల్11( మనంన్యూస్): కరీంనగర్ నగరపాలక సంస్థ లో జ్యోతి బా పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, కమీషనర్ సేవా ఇస్లావత్ తో పాటు పలువురు కార్పోరేటర్లు ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అంతే కాకుండా నగరంలోని కోతిరాంపూర్, శాతవాహన యూనివర్సిటీ వద్ద ఉన్న పూలే విగ్రహాలకు మేయర్, కమీషనర్ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ అనగారిన వర్గాల కోసం సామాజిక సంస్కరణ ఉద్యమ పోరాటం చేసిన వ్యక్తి అని అన్నారు. భార్య సావిత్రి బాయ్ పూలే తో కలిసి మహిళల విద్యకు మార్గదర్శకులగా నిలిచారన్నారు. భారతదేశంలో జరుగుతున్న సామాజిక దూరాచారాలకు వ్యతిరేకంగా పోరాటం చేసి వారికి హక్కులను సాధించి పెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు కంసాల శ్రీనివాస్, గంట కళ్యాణి శ్రీనివాస్, అదనపు కమీషనర్ స్వరూప రాణి, డిప్యూటీ కమీషనర్ త్రియంభ కేశ్వర్, ఎస్ ఈ నాగమల్లేశ్వర్ రావు, ఈఈ కిష్టయ్య, డీఈ ఓం ప్రకాష్, సానిటేషన్ సూపర్ వైజర్ రాజమనోహార్, ఆర్వో ఆంజనేయులు, వెటర్నరీ అధికారి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## పూలే ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి

### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



సిరిసిల్ల,ఏప్రిల్11( మనంన్యూస్): మహాత్మా జ్యోతిరావుపూలే నవతరానికి ఆదర్శప్రాయుడని వారి ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు.మహాత్మా జ్యోతిరావుపూలే జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దేశం గర్వించే గొప్ప మహనీయుల్లో పూలే ఒకరన్నారు. అణగారిన వర్గాల విద్యాభివృద్ధి కోసం పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త పూలే అని గుర్తు చేశారు.మూఢ నమ్మకాలపై సమరశంఖం పూరించారన్నారు. సమాజంలో సగభాగంగా ఉన్న స్త్రీలు అభివృద్ధి చెందకపోతే సమాజం అభివృద్ధి చెందదని భావించిన పూలే ముందుగా తన భార్య సావిత్రిని పాఠశాలకు పంపి అందరికీ ఆదర్శంగా నిలిచారని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు..

## డిజిటల్ హిందూ కన్క్లేవ్ కార్యక్రమాన్నివిజయవంతం చేయండి

### ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీ పొన్నం శ్రీనివాస్



చిగురుమామిడి,ఏప్రిల్11( మనంన్యూస్) :హైందవ చైతన్యం కోసం ఈ నెల ఏప్రిల్ 13న గురువారం డిజిటల్ హిందూ కన్క్లేవ్ కార్యక్రమాన్ని హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలో ఎల్కతుర్తి మండలంలోని శ్రీ సత్యసాయి గార్డెన్స్ లో నిర్వహించే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీ పొన్నం శ్రీనివాస్ కోరారు.మంగళవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో పొన్నం శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పీఠాధిపతులు, గురుజీలు, భారతీయ జనతా పార్టీ సీనియర్ జాతీయ నాయకులు,మధ్యప్రదేశ్ ఇంచార్జ్ మురళీధర్ రావు, నేషనల్ హబ్ ఎడిటర్ అండ్ చీఫ్ శ్రీ సాయి కృష్ణ, జర్నలిస్ట్ శ్రీ దేవిక రెడ్డి, భారతీయ జనతా పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే చాడ శ్రీనివాస్ రెడ్డి వస్తున్నట్లు తెలిపారు. కావున హుస్నాబాద్ నియోజకవర్గ హిందూ బంధువులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రోగ్రాం కోఆర్డినేటర్ పొన్నం శ్రీనివాస్ కోరారు.

## కంటి వెలుగును ప్రారంభించిన సర్పంచ్ లలిత



ఇల్లందకుంట, ఏప్రిల్ 11 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలం గడ్డివాని పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని గ్రామ సర్పంచ్ చెవుల లలిత మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంధత్వర హిత రాష్ట్రంగా తెలంగాణను ఆవిష్కరించేందుకు కెసిఆర్ ప్రవేశపెటిన కంటి వెలుగు శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకో వాలని సూచించారు. ఈ శిబిరాల్లో గ్రామంలోని ప్రతి ఒక్కరు కంటి పరీక్ష చేయించుకుని ఉచిత కంటి అద్దాలను పొందాలని తెలిపారు. శిబిరంలో అవసరమున్న వారికి కంటి అద్దాలను ఉచితంగా అందించడంతో పాటుగా, శస్త్ర చికిత్సలు అవసరమున్న వారికి కూడా ఉచితంగా ప్రభుత్వమే నిర్వహిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ తులసీదాస్, ఎంపీటీసీ సభ్యులు తెడ్ల ఓదేలు, డాక్టర్ నాగలక్ష్మి, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ కలాల లక్ష్మి రాజు, ఆప్తమాలజిస్ట్ రవి కిరణ్, హెల్త్ అసిస్టెంట్ రవీంద్రనాథ్, రాజశ్రీ, అరుణ, ఏఎన్ఎంలు భాగ్యలక్ష్మి, శ్రీలత, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయానికి అరకిలో వెండి వితరణ



జమ్మికుంట, ఏప్రిల్ 11 (మనం న్యూస్): జమ్మికుంట పట్టణంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి వారి వెండి తొడుగుల కోసం పెరుమళ్ళ అనసూయ, సుదర్శన్ గౌడ్ దంపతులు వారి కుమారుడు ప్రశాంత్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం అరకిలో వెండిని విరాళంగా అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులకు వెండిని అందజేశారు. ఈ కార్యక్రమంలో పురోహితులు డింగిరి ప్రవీణ్ కుమార్ ఆచార్యులు, నరేందర్ శర్మ ఆలయ కమిటీ కార్య నిర్వాణ కార్యదర్శి ఆకుల రాజేందర్, ఆలయ కోశాధికారి మాగంటి భాస్కర్, కార్యదర్శి ముదాం తిరుపతి, ధరణి మధుకర్, కటకోజుల మహేందర్, చుక్క పద్మ, కైలాసకోటి గణేష్ పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర మహోత్సవం



శంకరపట్నం, ఏప్రిల్ 11 (మనం న్యూస్): శంకరపట్నం మండలంలోని అంబాల్ పూర్ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవాలను మంగళవారం అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వేద మంత్రోచ్చారణల మధ్య అమ్మ వారి కల్యాణ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు జాతరకు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామంలోని మహిళలు నెత్తిన బోనాలను ఎత్తుకుని ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు. శివసత్తులు పూనకాలు, పోతురాజుల విన్యాసాలతో మధ్య బోనాల ఊరేగింపు అంగరంగ వైభవంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముంజ వసంత వెంకటేశం, ఉపసర్పంచ్ మడ్డి రవి, గౌడ సంఘ నాయకులు వార్డు సభ్యులు, కో-ఆప్షన్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరం ప్రారంభం



గోదావరిఖని, ఏప్రిల్ 11 (మనం న్యూస్): స్థానిక 48వ డివిజన్లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని కార్పొరేటర్ పొన్నం విద్యా లక్ష్మణ్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్,నగర మేయర్ బంగి అనిల్ కుమార్ సూచనల మేరకు ఈ నెల 11 నుండి 14 వరకు 48వ డివిజన్లో కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డివిజన్లోని ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తానిపర్తి విజయలక్ష్మి గోపాల్ రావు,డాక్టర్ మణికేశ్వర్ రెడ్డి, డాక్టర్ సరళ, సిఓ అనిత,ఏఎన్ఎంలు స్వప్న, శారద ,ఆశవర్కర్లు సరస్వతి,మమత,సాత్విక్,ఆర్పిలు లావణ్య, సుమలత తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత



జమ్మికుంట, ఏప్రిల్11( మనం న్యూస్): జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మోత్కులగూడెం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నరిగే అశోక్ కుటుంబం సభ్యులను బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు పొనగంటి శంకరయ్య, పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. తన వంతు సహాయంగా ఒక క్వింటాలు బియ్యం, పొనగంటి రవికుమార్ 50 కిలోల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో పొనగంటి కొమురయ్య,పొనగంటి ప్రశాంత్,ఆకుల పోచయ్య, గుత్తి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాప్రతినిధులు, అధికారులకు ఘన సన్మానం



తిమ్మాపూర్, ఏప్రిల్ 11 (మనం న్యూస్): జాతీయ పంచాయతీ అవార్డులలో భాగంగా కరీంనగర్ జిల్లా నుండి తిమ్మాపూర్ మండలం ఎంపికైన సందర్భంగా మానకొండూరు శాసనసభ్యు లు డా.రసమయి బాలకిషన్, తిమ్మాపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి రవీందర్ రెడ్డి, తిమ్మా పూర్ మండల పరిషత్ అధ్యక్షురాలు కేతిరెడ్డి వనిత-దేవేందర్ రెడ్డి లను కరీంనగర్ జిల్లా మండల పరిషత్ అభివృద్ధి అధికారుల సంఘం తరపున ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా డా. రసమయి మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జాతీయ అవార్డులను ఈనెల 17న ఎంపిపి, ఎంపిడిఓ ఇద్దరు కలిసి ఢిల్లీలో జరిగే జాతీయ అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమంలో రాష్ట్రపతి చేతుల మీదుగా ఈ అవార్డు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీం నగర్ జిల్లా శాఖ మండల పరిషత్ అభివృద్ధి అధికారుల సంఘం అధ్యక్షులు నీలగిరి దివ్యదర్శన్ రావు , ప్రధాన కార్యదర్శి ఎడబోయిన శ్రీనివాస్ రెడ్డి తో పాటు అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే

### బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి



మెట్ పల్లి,ఏప్రిల్ 11( మనం న్యూస్): బడుగు బలహీన వర్గాలకే కాకుండా కాకుండా అగ్రవర్ణ పేద ప్రజలకు కూడా చదువు చెప్పించిన ఘనత మహాత్మ జ్యోతిరావు పూలేదని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి అన్నారు. మంగళవారం కోర్టు ఆవరణలో ఏర్పాటుచేసిన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకల కార్యక్రమంలో ఆయన పటానికి పూలమాలవేసి జయంతి ఉత్స వాలను జరిపించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యోతిరావు పూలే మాదిరిగా న్యాయవాదులందరూ ప్రతి పౌరునికి చదువు చెప్పించే బాధ్యత తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి తెడ్డు ఆనంద్, న్యాయవాదులు రాజ్ మహమ్మద్, వెంకట్ నరసయ్య, లక్ష్మణ్, శంకర్ రెడ్డి, శ్రీనివాస్, ప్రవీణ్ రావు, మోహన్ రెడ్డి, వినయ్, వెంకటేష్, నరసయ్య, మహేష్, రాజా రామ్, లక్ష్మారెడ్డి, రమేష్ తదితరులు ఉన్నారు.

### ఎమ్మెల్యే సంజయ్‌ని కలిసిన గ్రామ పంచాయతీ కార్యదర్శులు



జగిత్యాల, ఏప్రిల్ 11 ( మనం న్యూస్): జగిత్యాల నియోజకవర్గ పంచాయతీ కార్యదర్శులు విధుల్లో చేరి నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంజయ్‌కుమార్ కేక్ కట్ చేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామల అభివృద్ధికి కార్యదర్శులు కృషి చేయాలని, పచ్చదనం,పరిశుభ్రత కాపాడాలని సూచించారు.

# బహుజనుల బతుకుల్లో వెలుగులు నింపిన యోధుడు పూలే

### బిజెపి మండల అధ్యక్షులు ప్రవీణ్



మానకొండూరు, ఏప్రిల్ 11 (మనం న్యూస్)ః దేశంలోని బహుజనుల బతుకుల్లో వెలుగులు నింపిన యోధులు మహాత్మా జ్యోతిబాపూలే అని మానకొండూరు బిజెపి మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్ అన్నారు. బిజెపి ఓబీసీ మోర్చా మండలాధ్యక్షులు మార్కొండ రమేష్ పటేల్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 196వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రవీణ్ మాట్లాడుతూ దేశంలో సామాజిక విప్లవానికి పునాదులు వేసిన గొప్ప దార్శనీకుడు, ఎంతోమంది మహిళలను విద్యావంతులుగా తీర్చిన విద్యావేత్త పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మియాపురం లక్ష్మణచారి, జిల్లా కార్యవర్గ సభ్యులు సిరిసిల్ల చంద్రయ్య, మండల ప్రధాన కార్యదర్శి సోన్నాకుల శ్రీనివాస్, బీజేవైఎం మండలాధ్యక్షుడు భాష బోయిన ప్రదీప్ యాదవ్, కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి గాడిచర్ల భూమయ్య, ఉపాధ్యక్షులు వ్యాట లక్ష్మారెడ్డి, నాయకులు నందగిరి బలరాం, కమటం సతీష్, కొంద్ర హరీష్, సింగిరెడ్డి రమణారెడ్డి, వీరారెడ్డి దొడ్డెల అఖిల్, రాపాక శ్యామ్ తేజ పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



కరీంనగర్, కలెక్టరేట్,ఏప్రిల్11( మనంన్యూస్): తెలంగాణ నాయీ బ్రాహ్మణ ఐక్యవేదిక జిల్లా శాఖ ఆధ్వర్యంలోనగరంలోని జిల్లా నాయీబ్రాహ్మణ విద్యార్థి హాస్టల్ వసతి గృహంలో మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ మహాత్మ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన దీనజన బాంధవుడు, మహిళా విద్యాభివృద్ధికి బాటలు వేసిన విద్యావేత్త జ్యోతిరావు పూలే అని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఒక్కరు వారి ఆశయ సాధనకు కృషి చెయ్యాలనిఅన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు జంపాల నర్సయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి సింగిరాల వెంకటస్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు అవుదుర్తి విజయ్ కుమార్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీరాముల రమేష్, నగర కోశాధికారి శ్రీరాముల రమేష్ (మున్న) ఇతర జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన బొమ్మ శ్రీరాం



చిగురుమామిడి ఏప్రిల్11(మనం న్యూస్):మండలంలోని సుందరగిరి గ్రామానికి చెందిన యువకుడు శనిగరం అంజనేయులు గత నాలుగు రోజుల క్రితం క్రికెట్ ఆడుతూ హుస్నాబాద్ లో గుండెపోటుతో మృతి చెందగా ఈ విషయం తెలుసుకున్న హుస్నాబాద్ నియోజకవర్గ బిజెపి నాయకులు బొమ్మ శ్రీరాం చక్రవర్తి మంగళవారం మృతిని కుటుంబాన్ని పరామర్శించారు. మృతిని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబానికి బిజెపి పార్టీ అండగా ఉంటుంది ఆయన హామీ ఇచ్చారు. అదే గ్రామానికి చెందిన కాశబోయిన రాజయ్య,గందె సాయమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ,కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలోబిజెపి మండల అధ్యక్షులు దుడ్డేల,లక్ష్మీనారాయణ ,బిజెపి నాయకులు పైడిపల్లి శ్రీనివాస్,బిజెపి నాయకులు వంగర మల్లేశం కందుకూరి సతీష్, బోయిని వంశీ , రెడ్డి శ్రీనివాస్ విజయ్ మణిదీప్ కనకయ్య తదితరులు ఉన్నారు,

## జ్యోతిరావు పూలే జీవితం స్ఫూర్తి దాయకం



జగిత్యాల ఏప్రిల్ 11 (మనం న్యూస్)బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన సామాజిక దార్శనికుడు జ్యోతిరావు పూలే అని అతని జీవితం అందరికీ స్ఫూర్తి దాయకమని జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ జిల్లా చైర్‌పర్సన్ దావా వసంత అన్నారు. మంగళవారం మహాత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలను జగిత్యాల పట్టణంలోని కలెక్టరేట్ లో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్లు బిఎస్సి లత, మంద మకరంద లతో కలిసి జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్, చైర్‌పర్సన్ దావా వసంత మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త, మానవాతావాది పూలే అంటూ వారి సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జిల్లా బిసి అభివృద్ధి అధికారి సాయిబాబా, బీసీ సంఘాలు ప్రతినిధులు ,జిల్లా వివిధ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా పూలే జయంతి వేడుకలు

కరీంనగర్, ఏప్రిల్ 11 (మనం న్యూస్)ః మహాత్మా జ్యోతిబాపూలే జయంతి వేడుకలను బిజెపి నగర పశ్చిమజోన్, ఓబిసి మోర్చాల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక విద్యానగర్‌లోని పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం బిజెపి జోన్ అధ్యక్షులు నరహరి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అణగారిన వర్గాలకు తన జీవితాన్ని ధారపోసిన గొప్ప మహనీయుడు, ఆధు నిక భారతదేశంలో మహిళ సాధికారతకు ఆద్యుడు పూలే అని కొనియాడారు. మహిళా విద్య కోసం అనేక పాఠశాలలు నెలకొల్పి దేశంలోని మహిళలను విద్య వైపు నడిపించార న్నారు. ఈ కార్యక్ర మంలో కార్పొరేటర్ కచ్చు రవి, బిజెపి, మోర్చాల నాయకులు, బూత్ అధ్యక్షులు ధర్మారం వెంకటస్వామి, అప్పాల శ్రీనివాస్, చంద్రగిరి వేణు, ఈరెడ్డి తిరుమ లరెడ్డి, కచ్చు మధు, దయ్యాల మల్లేశం, శీతాల రమేష్ చంద్ర, మోతె నారాయణరెడ్డి, కుదురు రవి, న్యాత ప్రవీణ్, వుడారపు విద్యాసాగర్, దయ్యాల సంజీవ్ కుమార్, పుప్పాల ఆంజనేయులు, చందు గౌడ్ పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలి

### రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్



గోదావరిఖని, ఏప్రిల్ 11 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పథకాలను ప్రతి గడపకు తీసుకెళ్లి బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని, బిఆర్ఎస్ పార్టీ గెలుపేలక్ష్యంగా పనిచేయాలనిరామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రామగుండం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ముఖ్య అధికార ప్రతినిధిగా మాదాసి రామమూర్తిని ఎమ్మెల్యే నియమించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ విస్తరణకు పాటుపడాలన్నారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పాటుపడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నాయకులు తోడేటి శంకర్ గౌడ్,మెతుకు దేవరాజ్,బొడ్డు రవీందర్,నారాయణదాసు మారుతి, చెలకలపల్లి శ్రీనివాస్, నూతి తిరుపతి,అల్లం రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల కలెక్టరేట్‌లో ఘనంగా పూలే జయంతి వేడుకలు

సిరిసిల్ల, ఏప్రిల్ 11 (మనం న్యూస్)ః మహాత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలను రాజన్న సిరిసిల్ల కలెక్టరేట్ లోని జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, రాష్ట్ర పవర్ లూమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరు ప్రవీణ్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ అరుణా రాఘవరెడ్డి జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జడ్పీ చైర్ పర్సన్ అరుణ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషిచేసిన సామాజిక దార్శనికుడు జ్యోతిరావు పూలే అని, అతని జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త, మానవాతావాది అని పూలే చేసిన సేవలను కొనియాడారు. కుల, లింగ వివక్షతకు తావు లేకుండా అన్ని వర్గాలకు విద్య అందాలని, విద్య ద్వారానే బలహీన వర్గాలు సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని పూలే భావించారన్నారు. అంటరానితనం, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వ్యక్తి పూలే అని అరుణ తెలిపారు. మహిళలు చదువుకుంటేనే అసమానతలు తొలగిపోతాయని భావించి మొదట తన భార్య సావిత్రీబాయిని విద్యావంతురాలిని చేసిన గొప్ప ఆచరణ వాదిగా పూలేను అభివర్ణించారు. కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ జ్యోతిరావు పూలే జీవితమే మనకు సందేశం కావాలని, దేశంలోని వెనుకబడిన వర్గాలతో పాటు నిమ్నజాతుల కోసం పోరాటం చేసి విజయం సాధించిన మహోన్నత వ్యక్తి మహాత్మా జ్యోతీరావు పూలే అని కొనియాడారు. వర్ణ, కుల, లింగ వివక్షపై పోరాడి ప్రజలను చైతన్యపరిచార ని అన్నారు. వెనుకబాటుకు మూలం సమాజంలో సగభాగమైన మహిళలు విద్యకు దూరమవడమే కారణమని



భావించి, స్త్రీలకు ప్రత్యేకంగా పూలే తన సతీమణి సావిత్రి బాయ్ పూలే తో కలిసి పాఠశాలలు ప్రారంభించారని కొనియాడారు. జ్యోతిరావు పూలే గొప్ప సంఘ సంస్కర్త, మానవాతావాది అని వారి సేవలను వారి సేవలను భారత దేశం స్మరించుకుం టుదన్నారు. వారి స్ఫూర్తిగా ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి ఫలాలు అన్ని వర్గాల పేద ప్రజలకు చివరి గడపకు చేరేలా జిల్లా యంత్రాంగం తరపున కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి, రైతు బంధు సమితి అధ్యక్షులు గడ్డం నర్సయ్య, జిల్లా బిసి అభివృద్ధి అధికారి మోహన్ రావు, జిల్లా రవాణా అధికారి కొండల్ రావు, జిల్లా కార్మిక శాఖ అధికారి రఫీ, డిపిఆర్ఓ మామిండ్ల దశరథం, బిసి సంఘాల ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు



చిగురుమామిడి, ఏప్రిల్ 11( మనంన్యూస్)ః చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో సర్పంచ్ శ్రీమూర్తి రమేష్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబా పూలే 196వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి కొత్త వినీత, జెడ్పిటిసి సభ్యులు గీకురు రవీందర్, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ హౌస్ ఫెడ్ చైర్మన్ హుస్నాబాద్ నియోజకవర్గ బిజెపి నాయకులు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి లు జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలను స్మరించుకొని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరసయ్య, చిగురు మామిడి బిఆర్ఎస్ పార్టీ సమన్వయ కో-ఆర్డినేటర్ కర్ర రవీందర్, ఎంపీటీసీ మెడబోయిన తిరుపతి, హుస్నాబాద్ మార్కెట్ యార్డ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీరామోజు రజిత కృష్ణమాచారి, జ్యోతిరావు పూలే విగ్రహ దాత జేరిపోతుల జయశ్రీ బాలచందర్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుల మామిడి అంజయ్య, బిజెపి మండల అధ్యక్షులు దొడ్డెల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు



పెద్దపల్లి, ఏప్రిల్ 11(మనం ప్రతినిధి): పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని విద్యుత్ సూఫరింటెండెంట్ కార్యాలయంలో మంగళవారం మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలను విద్యుత్ ఉద్యోగులు, డీఈ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు. వారిని ఆదర్శంగా ఎందరో మహానుభావులు కూడా తీసుకున్నారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఏఏఓ శ్రీనివాస్, జేఏఓ రాజయ్య, ఏడీఈ సత్యనారాయణ, సుగుణయ్య, అశోక్, సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే రసమయి



తిమ్మాపూర్, ఏప్రిల్ 11(మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి, పోలంపల్లి గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు రాష్ట్ర సాంస్కృ తిక సారథి చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా 93 లక్షల రూపాయల నిధులతో మన్నెంపల్లి, పొలంపల్లి గ్రామాల్లో రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. అనంతరం రసమయి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీ తోనే సాధ్యమని, ఇప్పటి వరకు నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల్లో సిసి రోడ్డు పనులు పూర్తి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు మేడి అంజయ్య, బొజ్జ తిరుపతి, బిఆర్ ఎస్ పార్టీ నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, తిమ్మా పూర్ మండలం బిఆర్ఎస్ మండల అధ్యక్షులు, సర్పంచ్ రావుల రమేష్, ఉప సర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్, పారునంది జలపతి లతో పాటు తహసిల్దార్, ఎంపీడీవో, అధికారులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## పూలే ఆశయాలు స్ఫూర్తిదాయకం

### ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ సెంట్రల్ కమిటి సభ్యులు జోజిరెడ్డి




కరీంనగర్, ఏప్రిల్ 11 (మనం న్యూస్)ః భారతీయ సామాజిక తత్వవేత్త మహాత్మా జ్యోతిబాపూలే ఆశయాలు స్ఫూర్తిదాయకమని ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ సెంట్రల్ కమిటీ సభ్యులు అంబటి జోజిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జ్యోతిబాపూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం జోజిరెడ్డి మాట్లాడుతూ దేశంలోని అన్ని వర్గాల ప్రజలు సమానత్వంతో జీవించాలని, అందరూ ఆర్థికాభివృద్ధి సాధించనప్పుడే దేశం అభివృద్ధి చెందినట్లని పూలే పేర్కొన్నారని తెలిపారు. ఆధిపత్య విలువలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తూ తన జీవితాన్ని ధారపోసిన సామాజిక తత్వవేత్త మహాత్మ జ్యోతిరావ్ పూలే అని కొనియాడారు. వర్ణ, లింగ వివక్షతకు వ్యతిరేకంగా, దళిత, గిరిజన,బహుజన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా దాదాపు రెండు వందల ఏళ్ల కిందట కార్యాచరణ చేపట్టిన ఆయన బాటలో ప్రతి ఒక్కరూ పయనించాలని జోజిరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ చొప్పదండి నియోజకవర్గ కన్వీనర్ పెద్దెల్లి శేఖర్, సభ్యులు పులిమాటి సంతోష్ కుమార్. బి. లింగమూర్తి, శేఖర్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మజ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

వీణవంక-ఏప్రిల్ 11(మనం న్యూస్) : మండల కేంద్రంలో మహాత్మజ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలు మంగళవారం బిసి సంక్షేమసంఘం మండల అధ్యక్షుడు మోటంవెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి మిఠాయిలు పంపిణీ చేశారు. బిసి,ఎస్సీ వర్గాలకు చెందిన నాయకులు ఆయనచిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పూలే బ్రాహ్మణ ఆదిపత్యంపై జీవితాంతం పోరాడాడని ,సాంఘీక అసమానతలను రూపుమాపాడని,బాలబాలికలకు విద్యా హక్కు కల్పించిన గొప్ప మహనీయుడని వారు కొనియాడారు. సతిసహగమనం, మూఢనమ్మకాలు పారద్రోలాడని, గొప్ప సంఘసంస్కర్త అని, ఆయన అడుగుజాడల్లో నడువాలని అన్నారు. భరతజాతి గర్వించదగ్గ మహానుబావుడని, పూలే ఆశయాలకు అనుగుణంగా బిసి ,ఎస్టీ,మైనార్టీవర్గాలు పోరాటం చేస్తే రాజ్యాధికారం సిద్దిస్తుందని అన్నారు. ఆయన ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమసంఘం



జిల్లా కార్యదర్శి దొమ్మటి రాజమల్లు, డివిజన్ అధ్యక్షుడు బుర్ర కుమార్ గౌడ్, మాజీ జడ్పిటిసి దాసారపు ప్రభాకర్, నాయకులు మురుమల్ల కొమురయ్య, మాజి ఎంపిటిసి రమేష్, కొలిపాక వెంకటేష్, అంబాల మధునయ్య, రాచపల్లి కుమార్, స్వామి, శ్రీనివాస్, గుండేడి సుధాకర్, మర్రి రవి ,ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులతో ఉద్యమాన్ని ఆపలేరు

## ఎబివిపి రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీ

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 11, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అక్రమ కేసులు నమోదు చేసి అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఉద్యమాలను ఆపలేదని ఎబివిపి రాష్ట్ర కార్యదర్శి చింతకాయల ఝాన్సీ అన్నారు. విద్యారంగ సమస్యలపై నిరంతరం ఉద్యమాలను చేస్తున్న విద్యార్థి పరిషత్ నాయకుల మీద అక్రమంగా కేసులు పెట్టడం, రౌడీషీట్‌లు తెరవడం, ఎన్‌కౌంటర్లు చేస్తామని బెదిరిస్తోన్న ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాలన్నారు. మంగళవారం సిరిసిల్లలోని ఎబివిపి కరీంనగర్ విభాగ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా టీఎస్పీఎస్సీ పరీక్షా పత్రాల లీకేజీ పైన అనేక ఉద్యమాలు చేస్తూ విద్యారంగ సమస్యలను పరిష్కరించడం ధ్యేయంగా పనిచేస్తున్న ఏబీవీపీ సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని స్టేట్ హాస్టల్స్ కన్వీనర్ రంజిత్, జిల్లా కన్వీనర్ నాగరాజుపై అక్రమంగా కేసులు బనాయించి రిమాండ్ చేసిన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కేసులను వెనక్కి తీసుకొని విద్యార్థి పరిషత్ నాయకులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సిరిసిల్లకు మంత్రి కేటీఆర్ ఎప్పుడు వచ్చినా విద్యార్థి పరిషత్ నాయకులను అరెస్టు చేస్తూ వివిధ రకాల సెక్షన్ల కింద కేసులు బనాయిస్తుందన్నారు. ఎలాంటి అనుమతి లేకుండా పాఠశాలను నడిపిస్తూ విద్యార్థుల దగ్గర నుంచి వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తూ లాభార్జనే ధ్యేయంగా నడుస్తున్న శుభోదయ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి పరిషత్ నాయకులు అడిగిన సందర్భంలో పాఠశాల యాజమాన్యానికి మద్దతుగా, అధికారుల అండదండలతో పరిషత్ నాయకులపై కేసులు బనాయించి జైలుకు పంపించా




రని ఆమె పేర్కొన్నారు. స్థానిక మంత్రి కేటీఆర్ ఇకనైనా విద్యార్థి పరిషత్ కార్యకర్తలపై కేసులు పెట్టడం మానుకోకపోతే సిరిసిల్ల కేంద్రంలో ఎక్కడ తిరగనివ్వకుండా చేస్తామని హెచ్చరించారు. ఏబీవీపీ నాయకుల మీద పెట్టిన కేసులకు వ్యతిరేకంగా విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో అనేక రకాల ఉద్యమాలను సిరిసిల్ల గడ్డ నుంచి ప్రారంభం చేస్తామని హెచ్చరించారు. హాస్టల్లో ఉన్న సమస్యలను, నిరుద్యోగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఝాన్సీ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎబివిపి స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్స్ మల్యాల రాకేష్, కోడి అజయ్, విభాగ్ ఎస్ఎఫ్డీ కన్వీనర్ సామనపెల్లి ప్రశాంత్ ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజు,కార్తిక్,మధు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పూలే జయంతి వేడుకలు

ఇల్లందకుంట, ఏప్రిల్ 11 (మనం న్యూస్): మహాత్మ జ్యోతిరావు పూలే 197 వ జయంతి వేడుకలను మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి తహసీల్దార్ మాధవి, బిసి సంఘం మండల అధ్యక్షులు మోత్కూరి శ్రీనివాస్ తదితరులు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించి కేక్ కట్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలు, కార్యచరణ నేటికి స్ఫూర్తిదాయకమన్నారు. దేశంలో మనుషులంతా అన్ని రంగాల్లో సమానత్వంతో జీవించాలని, ఆధిపత్య విలువలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తూ తన జీవితాన్ని ధారబోసిన గొప్ప భారతీయ సామాజిక తత్వవేత్త పూలే అని కొనియాడారు. వర్ణ, లింగ వివక్షకు వ్యతిరేకంగా దళిత గిరిజన బహుజన వర్గాల అభ్యున్నతి ధ్యేయంగా జ్యోతిబాపూలే దాదాపు రెండు వందల ఏళ్ల కిందటనే కార్యాచరణ చేపట్టారని తెలిపారు. గుణాత్మక మార్పుల దిశగా దేశంలోని స్త్రీలు దళిత బహుజనులు ఉద్యమించేలా పూలే కార్యాచరణ పురిగొల్పిందని తెలిపారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, అన్ని వర్గాల ప్రజలు సమాన హక్కులతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం నాయకులు సాయికృష్ణ, రామకృష్ణ, రాజేందర్, మధుకర్, గోవర్ధన్, వంశీకృష్ణ, శ్రావణ్., చింతల కౌశిక్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## డిసిసి కార్యాలయంలో ఘనంగా పూలే జయంతి వేడుకలు



జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 11 (మనం న్యూస్): జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో కాంగ్రెస్ అధ్వర్యంలో జ్యోతిబా పూలే జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పిసిసి సభ్యులు గిరి నాగభూషణం, ఇతర నాయకులు జ్యోతిబా చిత్ర పటానికి పులమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్త మోహన్, పిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ బండ శంకర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లేపల్లి దుర్గయ్య, పులి రాము, వీరబత్తిని శ్రీనివాస్, పుప్పాల అశోక్, నక్క జీవన్, కొంద్ర జగన్, చందా రాధా కిషన్, గుంటి జగదీశ్వర్, పిసిసి ఎన్ ఆర్ ఐ సెల్ కన్వీనర్ చాంద్ పాషా, కోర్టు శ్రీను, కమల్, సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ సునీత నరేష్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గుండా మధు, మైనారిటీ సెల్ పట్టణ అధ్యక్షుడు నేహాల్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గుండా మధు, బీరం రాజేష్, రియాజ్, లైసెట్టి విజయ్ పాల్గొన్నారు.

## ఎస్సెస్సీ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్



జగిత్యాల, ఏప్రిల్ 11 (మనం న్యూస్): జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్, పురాణీపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల, గౌతమ్ మోడల్ స్కూల్ లో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాలను మంగళవారం జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాషా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్ష సరళిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూలే జయంతి వేడుకలు



జమ్మికుంట, ఏప్రిల్ 11 (మనం న్యూస్): మహాత్మ జ్యోతి రావు పూలే జయంతి వేడుకలను జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంతో పాటు స్థానిక గాంధీ చౌరస్తాలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వర్ రావు, జెడ్పిటిసి సభ్యులు డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మహాత్మ జ్యోతిరావు పూలే బహుజన వర్గాల్లో పుట్టి అణగారిన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప మహనీయుడని కొనియాడారు. సమాజంలో కుల నిర్మూలన జరగాలంటే చదువు ఒకటేనని నమ్మిన వ్యక్తిగా, ప్రపంచానికి తెలిసే విధంగా తన భార్య సావిత్రిబాయి పూలేకు చదువు చెప్పి సొంతగా ఒక పాఠశాల ఏర్పాటుచేసి పేద వర్గాల అభివృద్ధి కోసం పాటు పాడిన ఆదర్శ దంపతులని గుర్తు చేశారు. బహుజనులను ఊరికి దూరంగా ఉంచి వారి మూఢనమ్మకాలతో ఈ వ్యవస్థను సర్వనాశనం చేస్తున్న అగ్రవర్గాల ఆగడాలను ఎదిరించిన గొప్ప ఆదర్శ పురుషుడని వారు గుర్తు చేశారు. బహుజన జాతి బాంధవుడుగా చరిత్రలో నిలిచిన వ్యక్తి అని కొనియాడారు. సత్యశోధక అనే సంస్థను స్థాపించి సమాజంలో స్త్రీ పురుషులు సమానమేనని బోధించిన గొప్ప హేతువాది అని తెలిపారు. పూలే ఆదర్శాలను యువత మార్గదర్శకంగా తీసుకోవాలని రాజేశ్వర్‌రావు, శ్రీరామ్ శ్యామ్‌లు యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, జమ్మికుంట మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు మాదిరెడ్డి వెంకట్ రెడ్డి ,వివిధ గ్రామాల సర్పంచులు, సమ్మారావ్ కృష్ణారెడ్డి, రామస్వామి, రాజ్ కుమార్ ,రాజిరెడ్డి ,మహేందర్, రాజేశ్వరరావు, రామరాజు, లింగారెడ్డి , వెంకటరాజిరెడ్డి మేడిపల్లిసంపత్ రాచపల్లి సదయ్య, బాబు ఇతర గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## జ్యోతిబా పూలే కృషి చిరస్మరణీయం

### మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ




రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 11, (మనం న్యూస్): సామాజిక వేత్త, అణగారిన వర్గాల మార్గదర్శకులు మహాత్మా జ్యోతిబాపూలే దేశ ప్రజల సమానత్వానికి చేసిన కృషి చిరస్మరణీయమని సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ చక్రపాణి అన్నారు. పూలే జయంతి వేడుకలను మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలతో ఘన నివాళులర్పించారు. అనంతరం కళ మాట్లాడుతూ కుల వివక్షతకు వ్యతిరేకంగా సమ సమాజ నిర్మాణం కోసం పోరాడిన తత్వవేత్త, సామాజిక దర్శకుడు మహాత్మా జ్యోతిరావు పూలే అన్నారు. సమ సమాజ నిర్మాణం కోసం మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే దళిత, బహుజన, మహిళ వర్గాల అభ్యున్నతి కోసం ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. విద్యా సమానత్వం ద్వారానే సమ సమాజ నిర్మాణం సాధ్యమవుతుందన్న వారి ఆలోచనలకు అనుగుణంగా విద్య రంగంలో అభ్యున్నతికై మంత్రి కేటీఆర్ విశేష కృషి చేస్తున్నారన్నారు. అందులో భాగంగా దాదాపు 7289 కోట్ల రూపాయల అంచనా విలువలతో మన ఊరు మనబడి పథకాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నారని అన్నారు. అంతేకాకుండా బాలికల, మహిళల విద్యాభివృద్ధికి ప్రత్యేక బాలికల వసతి గృహాల పాఠశాలలను కళాశాలలను ఏర్పాటు చేసి , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే విదేశీ విద్యా నిధి పేరుతో విదేశీ విద్యను అభ్యసించే విద్యార్థులకు 20 లక్షల రూపాయల ప్రభుత్వ సహాయాన్ని బడుగు బలహీన వర్గాలకు అందించడమే నిదర్శనం అని అన్నారు. అన్ని వర్గాల అభివృద్ధికి పాటుపడుతూ అందరికీ నాణ్యమైన విద్యను అందించేలా, కులవృత్తులను ప్రోత్సహిస్తూ దళిత బంధు ఇతర ఉపాధి కల్పన పథకాల ద్వారా బడుగు బలహీన వర్గాలలో ఆర్థిక అభివృద్ధిని పెంపొందించుకోవడానికి వివిధ సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం బాసటగా నిలుస్తుందని అన్నారు. అదేవిధంగా స్త్రీ విద్యకు, రక్షణకు, మహిళల ఆరోగ్యం వైద్యం, మహిళల ఆర్థిక సామాజిక ఎదుగుదల కోసం సీఎం కేసీఆర్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. దేశంలో స్వాతంత్ర ఉద్యమం ద్వారా, సామాజిక రాజకీయ విద్యా వైద్యం ఇలా పలు రంగాలలో విశేష సేవలు అందించిన మహానుభావులను స్మరించుకుంటూ వారి జయంతి వర్ధంతి వేడుకలను ప్రభుత్వపరంగా నిర్వహిస్తున్న సీఎం కేసీఆర్ ఆదర్శప్రాయులైన మహానుభావుల ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందేలా సమసమాజ నిర్మాణం కోసం కృషి చేస్తున్న మంత్రి కల్వకుంట్ల తారక రామారావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమలలో ముఖ్య అతిధులుగా తెలంగాణ రాష్ట్ర పవర్ లూమ్స్ మరియు టెక్స్‌టైల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు గడ్డం నర్సయ్య, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు పర్శ హనుమాండ్లు, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, కౌన్సిలర్ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

# మంచిర్యాల సభను విజయవంతం చేయాలి

## డిసిసి అధ్యక్షులు ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 11 (మనం న్యూస్)ః భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఈ నెల 14న మంచిర్యాల జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంగళవారం సిరిసిల్లలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీపై బీజేపీ ప్రభుత్వం కుట్ర పూరితంగా అక్రమ కేసులు నమోదు చేసి, ఆ కేసులపై రెండేళ్ల జైలు శిక్ష పడేలా చేసి ఆయనపై ఎంపీగా అనర్హత వేటు వేసి ఒక్కరోజు లోనే ఇంటిని సైతం ఖాళీ చేయించి ఒక భారీ కుట్రకు తెరలేపారని మండిపడ్డారు. దేశంలోని జాతీయ సంపదను ప్రజా ఆస్తులను ఆధానికి ధారాదత్తం చేసి అవినీతికి పాల్పడుతున్న అంశాలపై రాహుల్ గాంధీ నిలదీయడం, ఆదాని అక్రమ సంపాదనలపై, హిండెన్ బర్గ్ నివేదికల ఆధారంగా జాయింట్ పార్లమెంట్ కమిటీ వేయాలన్న డిమాండ్ చేస్తున్న తరుణంలో రాహుల్ గాంధీపై ఇలాంటి కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతున్నారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని, రాహుల్ గాంధీకి మద్దతుగా ఉండాలన్న లక్ష్యంతో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్రలో భాగంగా మంచిర్యాలలో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ సభకు అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ సెక్రెటరీ ఇన్చార్జి తెలంగాణ మాణిక్ రావు ఠాక్రే, ఏఐసిసి కార్యదర్శులు రోహిత్ చౌదరి, నదీమ్ జావీద్, బోసురాజు, పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు శ్రీధర్ బాబు, శాసనమండలి నేత జీవన్ రెడ్డి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్, మాజీ పీసీసీ అధ్యక్షులు, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులు హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశంలో టీపీసీసీ సభ్యులు నాగుల సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, జిల్లా మహిళ అధ్యక్షురాలు కాముని వనిత, కళ్యాణి చక్రవర్తితో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు



శంకరపట్నం, ఏప్రిల్ 11 (మనం న్యూస్)ః శంకరపట్నం మండలం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పాల్గొని పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన దీన జన బాంధవుడు సామాజిక స్థాపనలో భావితరాలకు నిత్య స్ఫూర్తి ప్రదాత మహాత్మ జ్యోతిబాపూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో శంకరపట్నం జడ్పిటిసి సభ్యులు లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి, హుజురాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చౌడమల్ల వీరస్వామి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంట మహిపాల్ , శంకరపట్నం ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు కీసర సంపత్ ,జిల్లా కార్యదర్శి భూమా సంపత్, మానకొండూర్ ముదిరాజ్ నియోజకవర్గ ఇన్చార్జి గూళ్ల రాజు , ముదిరాజ్ మహిళా జిల్లా కార్యదర్శి పల్లె స్వరూప ,యూత్ అధ్యక్షులు పోలు భరత్ ,పోలు రమేష్ రెడ్డి సురేష్, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే రసమయి



శంకరపట్నం, ఏప్రిల్ 11 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం రాజాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని స్థానిక ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అందరికీ స్ఫూర్తిదాత అని కొనియాడారు. అనంతరం మహాత్మా జ్యోతిబాపూలే జయంతిని పురస్కరించుకుని పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన బాంధవుడు, అసమానతలను వ్యతిరేకించి పోరాడిన మహానుభావుడు, దేశంలో అంటరానితనం నిర్మూలన కృషి చేసిన సామాజిక వేత్త పూలే అని కొనియాడారు. అనంతరం మండలంలోని ఎరడపల్లి, కన్నాపూర్, కేశవపట్నం, తాడికల్, అంబాల్ పూర్, ఇప్పలపల్లిలో పర్యటించిన రసమయి కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గంట మహిపాల్, హుజరాబాద్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు చౌడమల్ల వీరస్వామి, కొత్తగట్టు ఆలయ కమిటీ చైర్మన్ సాగి మలహాల్ రావు, ఉమ్మెత్తల సతీష్ రెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



తిమ్మాపూర్, ఏప్రిల్ 11(మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రామ కృష్ణ కాలనీలో సంఘ సంస్కర్త, బహుజన విద్యావ్యాప్తికి విశేష కృషి చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళ్లు అర్పించారు. అనంతరం ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్రోజు లక్ష్మణ్ మాట్లాడుతూ సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతికి పూలే చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా జిల్లా మెంబర్ బూట్ల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు తమ్మనవేణి రాజు యాదవ్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బోనాలు మోహన్, మోర్చా జిల్లా అధికార ప్రతినిధి తాళ్లపల్లి రాజు గౌడ్, ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు దురిశెట్టి రమేష్, మండల ఉపాధ్యక్షుడు ఆవుల వేణు యాదవ్, సుగుణాకర్, యాదగిరి, పాల్గొన్నారు.

## పౌష్టికాహారం సక్రమంగా అందించండి

### సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు



రామగిరి,ఏప్రిల్ 11 మనం న్యూస్ ః ప్రభుత్వం నుండి వచ్చే పౌష్టికాహారం సక్రమంగా అందించాలని రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు కోరారు. మంగళవారం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో రాంనగర్ అంగన్వాడి పాఠశాలలో చిన్నారులకు, తల్లులకు గర్భిణీ స్త్రీలకు సర్పంచ్ దుబ్బాక సత్యరెడ్డితో కలిసి సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు పౌష్టికాహారం అందించారు. రాంనగర్ లో ఏర్పాటు చేసిన నూతన అంగన్వాడీ సెంటర్‌కు పూర్తి స్థాయిలో ఆదరణ లభించిందన్నారు. సుమారు 60 మంది బాలింతలు,విద్యార్థులు,గర్భిణీలకు బాలామృతం ,కోడిగుడ్లు, పౌష్టికాహారం అందించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ పర్కాల శారధ,వార్డ్ సభ్యులు కుంట సదాలక్ష్మి,అంగన్వాడీ టీచర్ మాటేటి శారద పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకలు

### ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



కరీంనగర్, ఏప్రిల్ 11 (మనం న్యూస్)ః ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని, గంగా జమున తెహజీబ్ కు ప్రతిరూపంగా మారుతాయని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. సోమవారం నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో హుస్సేనీ పురలో నిర్వహించిన ఇఫ్తార్ విందుకు మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపవాస దీక్షలు పాటించే ముస్లింలకు ఖర్జూరలు, పండ్లు తినిపించి రోజాను విరమింపజేశారు. అనంతరం సహాపంక్తి భోజనం చేశారు. ఈసందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ ఇఫ్తార్ విందులు స్నేహబంధాన్ని పెంపొందిస్తాయని, హిందూ ముస్లింల ఐక్యతకు మారుపేరుగా నిలుస్తాయన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో అల్లాహ్ మెప్పు కోసం నెలరోజుల పాటు కఠోర మైన ఉపవాస దీక్షలు పాటించి, నెల రోజులు ఖురాన్ పారాయణం, తరవీహ్ నమాజ్ క్రమం తప్పకుండా ఆచరించి పుణ్య ఫలాలు పొందడం గొప్ప ధార్మిక సంకల్పమని కొనియాడారు. మనిషి జీవితంలో సంపాదన,డబ్బు కంటే ఆధ్యాత్మిక చింతనే ముఖ్యమన్నారు. మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో సర్వమతాలకు అన్ని విధాల ప్రాధాన్యం ఉండేదని నేడు అది కనిపించడం లేదన్నారు. అనంతరం ఇఫ్తార్ విందుకు హాజరైన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ కు, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కి పూలమాలలు, శాలువాతో ఇస్లామీయ సంప్రదాయ బద్ధంగా ముస్లింలు ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సందర్భంగా దావాతే ఇఫ్తార్ అనంతరం 2000 మందికి రుచికరమైన భోజనాలను ఏర్పాటు చేశారు. షబానా మహమ్మద్,హనీఫ్,మహమ్మద్ అబ్దుల్ భారీ,మహమ్మద్ సిరాజొద్దిన్, జాఫర్, ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎండి తాజ్,సమద్ నవాబ్,కమ్రొద్దిన్, అక్బర్ అలీ, నదీం,మంజూరలి, ఖాజా మోయినొద్దిన్,గుండాటీ శ్రీనివాస్ రెడ్డి,శ్రవణ్ నాయక్, చర్ల పద్మ,లింగంపల్లి బాబు, పోరాండ్ల రమేష్,ముక్క భాస్కర్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వాగేశ్వరి పార్మసీ కళాశాలలో..

## విదేశీ విద్య, ఉద్యోగాలపై అవగాహన సదస్సు




తిమ్మాపూర్, ఏప్రిల్ 11 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలోని వాగేశ్వరి ఫార్మసీ కళాశాలలో కెఎన్ఎన్ కెరియర్ కోచింగ్, ఓవర్సీస్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ ఆధ్వరంలో మంగళవారం విదేశీ విద్య, ఉపాధి అవకాశాలపై విద్యార్థి, విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా సీఈవో ముకేశ్ బన్సాల్, రాజు చిన్న, వి.మహేష్‌లు మాట్లాడుతూ విదేశాల్లో వివిధ రకాలైన ఉన్నత విద్యా కోర్సులు, విదేశాలకు వెళ్లేందుకు అవసరమైన వివిధ పరీక్షలు, ఉద్యోగ అవకాశాల గురించి సవివరంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధాన కార్యదర్శి డాక్టర్ గంద్ర శ్రీనివాస్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి డాక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు వి.వినోద్, సిహెచ్.ప్రకాష్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహనీయుల ఆలోచనలను ముందుకు తీసుకెళ్తాం

### - భారతదేశానికి వన్నెతెచ్చిన మహనీయులు జ్యోతిబాపూలే

### మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్‌బాబు




మంథని,ఏప్రిల్ 11 మనం న్యూస్ : మంథని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహాత్మా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం శ్రీధర్‌బాబు మాట్లాడుతూ భారతదేశానికి వన్నెతెచ్చిన మహనీయులు జ్యోతిబాపూలే అని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో మహనీయుల జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింద న్నారు. ఉత్సవాలలో భాగంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రంలో మొట్టమొదటి మహాత్మ జ్యోతి బాపూలే విగ్రహాన్ని ముందుండి కరీంనగర్‌లో ఆవిష్కరించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా మహనీయుల ఆలోచనలను ఒక ప్రత్యేకమైన శ్రద్ధతో ముందుకు తీసుకెళ్తామని ఈ సందర్భంగా తెలిపారు. జ్యోతిబాపూలే ఆలోచన మేరకు గొప్ప రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని కాంగ్రెస్ పార్టీ ఒక స్ఫూర్తిదాయకంగా ప్రజల్లోకి తీసుకెళ్ళిందన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని కోల్పోయి రాజ్యాంగాన్నే రూపుమాపి పార్టీలపరంగా ఉపయోగించే కార్యక్రమంలో భారతీయ జనతాపార్టీ ఉందన్నారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి,వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త జ్యోతిబాపూలే అని అన్నారు. సమాజంలో కులపరమైన వివక్షలను,అన్యాయాలను రూపుమాపడానికి తన జీవితాన్ని ధారబోసిన మహాత్ముడు జ్యోతిబాపూలే అని వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్‌బాబు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త వారి ఆశయ సాధనకు పాటుపడతారని ఆయన తెలియజేశారు. అనంతరం మంథని నియోజకవర్గంలోని అన్ని మండలాలలోని దాదాపు 80 లక్షల రూపాయలు విలువచేసే 118 మందికి సీఎం ఆర్ ఎఫ్ చెక్కులు మంజూరు కాగా ఈ సందర్భంగా మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు సెగ్గం రాజేష్,టౌన్ అధ్యక్షులు పోలు శివ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శశిభూషన్‌కాచే,మంథని సత్యం,జంజర్ల శేఖర్,మున్సిపల్ కౌన్సిలర్ పెండ్లి రమా,ఎరుకల ప్రవీణ్,బండ కిషోర్‌రెడ్డి,కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు,అన్ని విభాగాలు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతి రావు పూలే స్ఫూర్తితో ముందడుగు వేయాలి

### నాయబ్ తహసీల్దార్ ఉదయ్‌కుమార్



ముత్తారం,ఏప్రిల్ 1 1మనం న్యూస్ : జ్యోతిరావు పూలే 196 వ జయంతి వేడుకలు పురస్కరించుకొని ముత్తారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం లో నాయబ్ తహసీల్దార్ ఉదయ్‌కుమార్  ఆ మహానీయుని చిత్రపటానికి పూలమాల వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గొప్ప సామజిక వేత్త సంఘ సంస్కర్త అని కొనియాడారు. ఈ దేశంలో పేదవారికి చదువును అందించినట్లు వంటి గొప్ప మహోన్నత వ్యక్తి శక్తి కుల వివక్షత వ్యతిరేకంగా పోరాటం చేసి ధైర్య వంతుడు అని కొనియాడారు. నేటి తరం యువతీ యువకులు మహనీయుని ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాల కోసం ముందుకు నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిఎస్ఓ సంధ్య,మండల సర్వేయర్ లలిత,జూనియర్ అసిస్టెంట్ మదన్,విఆర్ఏ లు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం సక్రమంగా అందించండి

### సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు



రామగిరి,ఏప్రిల్ 11 మనం న్యూస్ : ప్రభుత్వం నుండి వచ్చే పౌష్టికాహారం సక్రమంగా అందించాలని రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు కోరారు. మంగళవారం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో రాంనగర్ అంగన్వాడి పాఠశాలలో చిన్నారులకు, తల్లులకు గర్భిణీ స్త్రీలకు సర్పంచ్ దుబ్బాక సత్యరెడ్డితో కలిసి సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు పౌష్టికాహారం అందించారు. రాంనగర్ లో ఏర్పాటు చేసిన నూతన అంగన్వాడీ సెంటర్‌కు పూర్తిస్థాయిలో ఆదరణ లభించిందన్నారు. సుమారు 60 మంది బాలింతలు,విద్యార్థులు,గర్భిణీలకు బాలామృతం,కోడిగుడ్లు,పౌష్టికాహారం అందించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ పర్కాల శారధ,వార్డ్ సభ్యులు కుంట సదాలక్ష్మీ,అంగన్వాడీ టీచర్ మాటేటి శారద పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ



ముత్తారం,ఏప్రిల్ 11 మనం న్యూస్ : ముత్తారం మండలంలోని అడవిశ్రీరాంపూర్ గ్రామానికి చెందిన పలువురు బాధితులు అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన చెక్కులను ఏఐసీసీ కార్యదర్శి మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. మెట్టు ఓదమ్మ 100000 రూపాయలు,ఓడ్నాల మానస 39వేల రూపాయలు,ఎడ్ల ఓదమ్మ 28000 రూపాయలు,నిమ్మతి నాగరాజు 25000 రూపాయల చెక్కులను మంగళవారం అందజేశారు. వారితో పాటు వార్డు సభ్యులు ఆకోజ్,బైరి రాజు,లక్కం ప్రభాకర్,నిమ్మతిరవి,మారుపాక ప్రకాష్,ఎడ్ల మొగిలి,దామా మధన్,సందెల స్వామి,గొర్ల శంకర్,వీరగోని అంజి,సంఘం వంశీ,అంబటి కుమార్,సల్పాల నాగేష్,చొప్పరి రాజు,తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా



మంథని,ఏప్రిల్ 11 మనం న్యూస్ : మంథని పట్టణంలో బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి ఆదేవాల మేరకు మంగళవారం మహాత్మ జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా పట్టణ అధ్యక్షులు ఎడ్ల సదశివ ఆధ్వర్యంలో బిజెపి పార్టీ మండల నాయకులు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ మనదేశంలో బడుగు బలహీన,వర్గాల హక్కుల కొరకై పోరాడి ద్వారానే సమాజభివృద్ధి జరుగుతుందని విద్య కోసం అహర్నిశలు శ్రమించిన మహనీయులు జ్యోతిరావు పూలే అని అన్నారు. సావిత్రిబాయికి తానే గురువై విద్యానిందించి దేశంలోనే మొదటి విద్యావంతురాలుగా తీర్చిదిద్ది సమాజానికి మహిళ విద్య ఎంత ఉపయోగమో చాటి చెప్పిన గొప్ప మానవతావాది జ్యోతిరావు పూలే అని అన్నారు. భార తదేశానికి వన్నేతెచ్చిన మహనీయులు అని సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి,వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త జ్యోతిబాపూలే అని కొనియాడారు. సమాజంలో కులపరమైన వివక్షలను అన్యాయాలను రూపమాపడానికి తన జీవితాన్ని ధారబోసిన మహానుభావుడని వారి ఆశయాలని ముందుకు తీసుకెళ్తామని బిజెపి నాయకులు నాయకులు ఈ సందర్భంగా తెలిపారు. ప్రతి కార్యకర్త వారి ఆశయ సాధనకు పాటుపడతాడని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ సశక్తి కరాన్ అభియాన్ నియోజకవర్గ ఇంచార్జ్ చిలువేరి సతీష్,మంథని అసెంబ్లీ కో కన్వీనర్ నాంపల్లి రమేష్,పట్టణ ప్రధాన కార్యదర్శి సబ్బాని సంతోష్,మండల ప్రధాన కార్యదర్శి తోట మధుకర్,ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి బోయిని నారాయణ,ముత్తారం మండల ఇంచార్జ్ పోతరవేని క్రాంతి కుమార్,సీనియర్ నాయకులు బోగోజు శ్రీనివాస్,రేపాక శంకర్,ఎడ్ల సాగర్,బొల్లంపల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## భారత రత్న బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఏర్పాట్లను సమీక్షించిన ఆర్జీ-3 జియం



రామగిరి,ఏప్రిల్ 11 మనం న్యూస్ : సింగరేణి వ్యాప్తంగా ప్రతి సంవత్సరం భారతరత్న అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుతుంది. అదేవిధంగా ఈ సంవత్సరం కూడా సెంటినరీ కాలనీ రాణి రుద్రమ దేవి క్రీడా ప్రాంగణం వద్ద ఈ వేడుకలను జరిపేందుకు ఏరియా కమిటీ నిర్ణయించింది. పాఠశాల విద్యార్థులకు అంబేద్కర్ కృషి వ్యాసరచన పోటీలు మంగళవారం నిర్వహించారు. 14న తేదీన వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఆర్జీ-3 జియం టి.వెంకటేశ్వరరావు ఏర్పాట్ల కమిటీతో ఇతర అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ జయంతిని పండగలా నిర్వహించవసిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో యస్‌సి అసోసియేషన్ తరపున సెక్రటరీ ఏ.నాగేశ్వరరావు,యస్‌టి అసోసియేషన్ తరపున బానోత్ కర్ణ,ఆర్జీ-3 రఘుపతి యస్ ఓ టు జియం,బైద్య యస్ ఓటు జియం ఏపిఏ,డిజియం పర్సనల్ విలాస్ శ్రీనివాస్ పోతెదార్, యస్‌యస్ఓ లక్ష్మీనారాయణ,యస్ఇ సివిల్ పద్మరాజు,ఆర్జీ-3 యస్సి లైజన్ ఆఫీసర్ శ్రావణ్‌కుమార్,యస్టి లైజన్ ఆఫీసర్ యల్.వినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యాలయంలో ఘనంగా పూలే జయంతి వేడుకలు

కరీంనగర్, ఏప్రిల్ 11 (మనం న్యూస్): మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను తెలుగుదేశం పార్టీ కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు వంచ శ్రీనివాస్ రెడ్డి పూలే చిత్ర పటానికి పూల మాలవేసి నివాళులు ఆర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కళ్యాడపు ఆగయ్య, ఎడ్ల వెంకటయ్య, దామెర సత్యం, నాయకులు అనసూర్య నాయక్, సాయిల్ల రాజమల్లయ్య, అవుదుర్తి విజయ్ కుమార్, బోలుమల్ల సదానందం, ఎలిమిల్లి కిషన్,ఎస్ రాజేశం, ఆకుల కాంతయ్య, రొడ్డ శ్రీనివాస్, ఎర్రోజు హయగ్రీవచారి, తాటికొండ శేఖర్, యూసుఫ్, నరేందర్ దత్తు, వి.లక్ష్మణ్ రావు మిట్టపల్లి శ్రీనివాస్, సాధినేని ప్రభాకర్, ఎం.డి. జలీలొద్దిన్, మేకల రాయమల్లు, ఉళ్లేందుల నర్సయ్య, జగన్ తదితరులు పాల్గొన్నారు.